# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


విజయవాడ,
**తేదీ : 1 సెప్టెంబర్, 2017.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : జి.వో. నెం. 64ను రద్దు చేయమని కోరుతూ...**

వ్యవసాయ పరిశోధన మండలి (ఐసిఎఆర్) గుర్తింపులేని యూనివర్శిటీల్లో చదివినవారికి ఉద్యోగ అవకాశాలు కల్పించే జి.వో.నెం. 64 వలన ఐసిఎఆర్ గుర్తింపుగలిగిన కాలేజీల్లో చదివిన వేలాది మంది విద్యార్థులకు అన్యాయం జరుగుతోంది. 2000 సం॥లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి.వో. 16 ప్రకారం వ్యవసాయశాఖలో ఉద్యోగాల భర్తీకి ఐసిఎఆర్ గుర్తింపు కలిగిన కాలేజీలనుండి డిగ్రీ పొందాల్సి వుంది. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 64 జి.వో. దానికి విరుద్ధంగా వున్నది. ఈ జి.వో.వల్ల అక్రమార్కులు నకిలీ సర్టిఫికేట్లతో దొడ్డిదారిన వ్యవసాయ శాఖ ఉద్యోగాలు పొందడానికి అవకాశాలు ఏర్పడ్డాయి. దీనివలన ఐసిఎఆర్ నిబంధనల ప్రకారం బిఎస్సీ (అగ్రి), ఎమ్మెస్సీ (అగ్రి) కోర్సులు చదివిన వేలాదిమంది విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన చెందుతున్నారు.

ఇప్పటికే రాష్ట్రంలో వున్న వ్యవసాయ యూనివర్శిటీ విద్యార్థులు జి.వో. 64 రద్దుకోసం గత నెల రోజులుగా ఆందోళన చేస్తున్నారు. వారి ఆందోళన న్యాయసమ్మతమైనది. కావున తమరు జోక్యం చేసుకొని తక్షణం జి.వో. 64ను ఉపసంహరించాలని కోరుతున్నాను.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి